# కాంగ్రెస్‌కు ఓటేస్తే కారు చీకట్లే

- బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి
- సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- అభివృద్ధి చూసి మరో మారు ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

వేములపల్లి, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపు మాటలు నమ్మి ఓటేస్తే రాష్ట్రంలో కారు చీకట్లు తప్పవని బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, వేములపల్లి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం కలికారు. మహిళలు బొట్టుపెట్టి ఆశీర్వదించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులు స్వచ్ఛందంగా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ పదేండ్లలో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పారీ ప్రజలను గాలికి వదిలేసిందే తప్ప వారి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ కుర్చీల కొట్లాటే తప్ప ప్రజల గురించి పట్టించుకున్న నాథుడు లేడన్నారు. 11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆ పార్టీ నాయకులను డిమాండ్ చేశారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నారన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా వారి వివాహానికి ఆర్థిక సాయం అందించారన్నారు. వ్యవసాయానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు.



అన్నపురెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

### రూ.258 కోట్లతో అభివృద్ధి

వేములపల్లి మండలంలో 2014 నుంచి 2023 వరకు రూ.258.21కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు. దాంతో పాటు సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.286.70కోట్లు వెచ్చించింది తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగేందుకు మరో మారు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. తనను మరో మారు ఆశీర్వదిస్తే మిగిలిన అభివృద్ధిని అనతికాలంలోనే పూర్తి చేస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన అన్ని పథకాలను సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రాగానే అమలు చేస్తారన్నారు. అసైన్డ్ భూములపై ఉన్న ఆంక్షలను రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఎత్తివేయనుందని చెప్పారు. అగ్రవర్ణాల పేదల పిల్లల కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డు దారులకు పూర్తి స్థాయిలో సన్నబియ్యాన్ని అందిస్తామన్నారు. గతంలో ఇచ్చిన ప్రతి హామీని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని, ప్రస్తుతం మ్యానిఫెస్టోలో ఉన్న వాటిని సైతం వందశాతం అమలు చేస్తుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి తనను మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సర్పంచులు చిర్ర మల్లయ్యయాదవ్, మజ్జిగపు పద్మ, అనిరెడ్డి నాగలక్ష్మి, దేశిరెడ్డి లక్ష్మి, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, బత్తుల ధనమ్మ, నాయకులు కృపాకర్‌రావు, ఇరుగు వెంకటయ్య, నాగవెల్లి శంకర్, జావెద్, పుట్టల పాల్, మజ్జిగపు శ్యామ్, సతీశ్‌రెడ్డి, ఉగ్గె మునీశ్వర్ పాల్గొన్నారు.



వేములపల్లిలో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

### బీఆర్ఎస్‌లో చేరికలు

వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెం సర్పంచ్ దేశిరెడ్డి లక్ష్మీశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పాల్వాయి శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పుట్టల సందీప్, జడ యాదగిరి, నరేశ్, అశోక్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, కొండ శ్రీను, కార్యకర్తలు ఉన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



మహిళలను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

## మిర్యాలగూడ అభివృద్ధికి బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

మిర్యాలగూడ, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ పాలనలోనే మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ కోరారు. గురువారం పట్టణంలోని గాయత్రినగర్‌లో కౌన్సిలర్ కుర్ర చైతన్యతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాల మహిళలకు రూ.3వేల జీవనభృతి, ప్రతి ఇంటికి రూ.5 లక్షల కేసీఆర్ బీమా, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఆసరా పింఛన్లు, రైతుబంధును పెంచి మరింతగా భరోసా కల్పించనున్నట్లు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట అడవిదేవులపల్లి వైస్ ఎంపీపీ కూరాకుల మల్లీశ్వరీగోపినాథ్, పార్టీ నాయకురాళ్లు సరిత, రూప, జ్యోస్న పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి : వైస్ ఎంపీపీ

మిర్యాలగూడ రూరల్, నవంబర్16 : బీఆర్ఎస్ పాలనలోనే మిర్యాలగూడ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందిందని వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మాజీ ఎంపీపీ పేలప్రోలు తిరుపతమ్మ అన్నారు. గురువారం మండలంలోని తడకమళ్ల, జప్తి వీరప్పగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని కోరారు. వారి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ చలికంటి యాదగిరి, ముక్క లింగయ్యయాదవ్, పాలకూరి మోహన్‌గౌడ్, సర్పంచ్ పెలప్రోలు శ్రీలతాహరిబాబు పాల్గొన్నారు.



తడకమళ్లలో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ సైదులు

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు అధిక మెజార్టీ అందించాలి

- బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ : బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ గురువారం పట్టణంలోని సంతోష్‌నగర్‌లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఏఎంసీ మాజీ చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి పగిడిమర్రి నాగేంద్రచారిలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. పదేండ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించాలని కోరారు.



వృద్ధురాలిని పలుకరిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- పార్టీ మండలాధ్యక్షుడు బాబయ్య

మాడ్గులపల్లి, నవంబర్ 16: పదేండ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షమ పథకాలు అందించి ఆదుకున్నారని, అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించలని పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు నోముల భగత్, నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ రైడ్స్ జరిగాయంటూ ప్రతిపక్ష నాయకులు అబద్ధపు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఆయన వెంట జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పోకల రాజు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ పోయినది**
కొండోజు దుర్గాదేవి W/o.నర్సింహ్మా చారి, గాయత్రి నగర్, నల్లగొండ (Town & Dist) నివాసికి చెందిన నిడమనూరు (V & M) నల్లగొండ (Dist.)లో Sy.No.230లో 164, Sq Yard'sకు సంబంధించిన ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ (No.5884/2018) పోయినది దొరికినవారు సంప్ర|| 9494896558.
NLG-

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |